Digital, tmedia.net.in

# టీ-మీడియా

tmedia.net.in

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక :336
పేజీలు : 5

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

ఆదివారం 23/08/2026 టీమీడియా మెయిన్ ఎడిషన్ ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## కాలువలోకి దూసుకెళ్లిన శ్రీచైతన్య స్కూల్ బస్సు..

**⏭ 20 మంది విద్యార్థులకు గాయాలు**



**టీ మీడియా, ఆగస్టు 22, జి.కొండూరు :** ఎన్టీఆర్ జిల్లాలో స్కూల్ బస్సు ప్రమాదానికి గురైంది. జి.కొండూరు మండలం కట్టుబడిపాలెం వద్ద తారకరామ కాలువలోకి స్కూల్ బస్సు దూసుకెళ్లింది. ఇబ్రహీంపట్నంకు చెందిన శ్రీచైతన్య స్కూల్ బస్సు అదుపుతప్పి పల్టీ కొట్టింది. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో సుమారు 20 మంది విద్యార్థులు ఉన్నట్లు సమాచారం.ప్రమాదంపై సమాచారం అందుకున్న జి.కొండూరు పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. స్థానికుల సహకారంతో బస్సులో చిక్కుకున్న విద్యార్థులను సురక్షితంగా బయటకు తీసుకొచ్చేందుకు సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. విద్యార్థుల పరిస్థితిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఖాళీగా 8.7 కోట్ల మంది యువత



**⏭ చదువు, ఉద్యోగం, శిక్షణకు దూరం**

**⏭ నీతి ఆయోగ్ రిపోర్ట్**

**టీ మీడియా, ఆగస్టు 22, ఢిల్లీ బ్యూరో :** దేశంలో ఉపాధి, నైపుణ్యాభివృద్ధి రంగానికి సంబంధించి నీతి ఆయోగ్ ఒక సంచలన విషయాన్ని వెల్లడించింది. భారతదేశంలో 15 నుంచి 29 సంవత్సరాల మధ్య వయస్సు గల దాదాపు 8.7 కోట్ల మంది యువత ప్రస్తుతం ఎలాంటి చదువు లేదా ఉద్యోగం లేదా నైపుణ్య శిక్షణ లేకుండా ఖాళీగా ఉన్నారని తాజా నివేదిక స్పష్టం చేసింది. 2021 లో నిర్వహించిన నేషనల్ శాంపిల్ సర్వే 78వ రౌండ్ డేటా ఆధారంగా 'రీఇమైజినింగ్ స్కిల్లింగ్ ఫర్ వికసిత్ భారత్ ఏ2047' పేరుతో నీతి ఆయోగ్ ఈ రిపోర్టును రూపొందించింది. స్వయం ఉపాధిని ప్రోత్సహించడానికి, స్థానికంగా డిమాండ్ ఉన్న రంగాలు, భవిష్యత్తులో అభివృద్ధి చెందే, మంచి అవకాశాలు ఉన్న ఇతర రంగాలకు అనుగుణంగా యువతను తీర్చిదిద్దడానికి సబ్సిడీతో కూడిన నైపుణ్య శిక్షణ కార్యక్రమాల్ని తక్షణమే అందించాల్సిన అవసరం ఉందని ఈ నివేదిక నొక్కిచెప్పింది.

**అంతంత మాత్రంగానే ఆదాయం- మళ్లీ నైపుణ్య శిక్షణకు ఖర్చులు ఎలా?**

చదువు, ఉద్యోగం, శిక్షణ లేని యువతను పేరుతో ఇక్కడ నీతి ఆయోగ్ నిర్వచించింది. వీరు 15 నుంచి 29 మధ్య వయస్కులతో పాటు నిరుద్యోగుల్ని కూడా ఈ కేటగిరీ కింద నీతి ఆయోగ్ వర్గీకరించింది. ఈ నీట్ కేటగిరీ యువతకు ప్రధానంగా ఆర్థిక ఇబ్బందులు ఉన్నట్లు గుర్తించింది. నీతి ఆయోగ్ ప్రకారం- ముఖ్యంగా తగిన ఆదాయం లేకపోవడం, గతంలో చదువుల కోసం చేసిన ఖర్చుల వల్ల తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే ఉన్న ఆర్థిక భారాల మధ్య మళ్లీ డబ్బులు చెల్లించి నైపుణ్య శిక్షణ పొందడం వారికి సాధ్యపడట్లేదు.ఇంకా తక్కువ రాబడి ఉన్న కుటుంబాలకు చెందిన విద్యార్థులు కాలేజీ ఖర్చులు, ప్రైవేట్ ట్యూషన్లకే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితుల్లో సాధారణ డిగ్రీతో పాటు డబ్బులు కట్టి అదనంగా స్కిల్ కోర్సులు (నైపుణ్య శిక్షణ) చేయడం వారికి భారంగా మారుతోంది. ఇంకా డిగ్రీ పూర్తి చేసిన వెంటనే చాలా మంది గ్రాడ్యుయేట్లు (పట్టభద్రులు) వారి కుటుంబాల్ని పోషించుకునేందుకు తక్కువ జీతమైనా సరే ఏదో ఒక చిన్న ఉద్యోగంలో చేరిపోతున్నారని నీతి ఆయోగ్ విచారం వ్యక్తం చేసింది. మరికొందరు ఉద్యోగాలు లభించక ఈ నీట్ యువతగా మిగిలిపోతున్నారని తెలిపింది.

**చదువుకు తగ్గ ఉద్యోగాలు చేస్తున్నది 8.25 శాతమే!**

దేశంలో డిగ్రీ పూర్తి చేసిన వారిలో కేవలం 8.25 శాతం మంది మాత్రమే తమ విద్యార్హతకు తగిన ఉద్యోగాల్లో కొనసాగుతున్నారని నీతి ఆయోగ్ ఆందోళన వ్యక్తం చేసింది. ప్రాక్టికల్ లెర్నింగ్‌కు పరిమిత సంఖ్యలో అవకాశాలు, పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన శిక్షణ లేకపోవడం వల్ల చదువుకున్న యువతలోనూ ఉద్యోగం సాధించే అర్హత తగ్గడానికి కారణమని తెలిపింది. దీంతో చీజుజు యువతతో పాటు మహిళలకు తక్కువ ఖర్చుతో కూడిన లేదా పూర్తి సబ్సిడీతో కూడిన శిక్షణా (మిగతా 2లో)



# కేంబ్రిడ్జ్ వర్సిటీని సందర్శించిన సీఎం రేవంత్‌రెడ్డి



**⏭ విద్య, పరిశోధనల్లో భాగస్వామ్యంపై చర్చ**

**టీ మీడియా, ఆగస్టు 22, హైదరాబాద్ బ్యూరో :** లండన్?లోని ప్రఖ్యాత కేంబ్రిడ్జ్? వర్సిటీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం సందర్శించింది. విద్య, పరిశోధన రంగాల్లో భాగస్వామ్యంపై కేంబ్రిడ్జ్? ప్రతినిధులతో సీఎం చర్చించారు. హైదరాబాద్?లో ఎడ్యుకేషన్?, రీసెర్చ్? ప్రొగ్రామ్?లు పెట్టాలని కోరారు. యువపారిశ్రామికవేత్తలకు ఇంక్యుబేషన్?, స్టార్టప్?ల అభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలని విజ్ఞప్తి చేశారు. స్పష్టమైన కార్యచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని ఇరువర్గాలు నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్?బాబు, సీఎం సలహాదారు రామకృష్ణారావు, ప్రత్యేక సీఎస్? జయేశ్? రంజన్?లు హాజరయ్యారు.ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు లివర్?పుల్ ఆసక్తి : లైఫ్ సైన్సెస్, టెక్నాలజీ, క్రీడలు, సృజనాత్మక ఆర్థిక వ్యవస్థకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు లండన్‌లోని లివర్‌పూల్ సిటీ డెవలప్‌మెంట్ విభాగం ఆసక్తి చూపింది. భాగస్వామ్య ఒప్పందం చేసుకునేందుకు లివర్‌పూల్ ప్రతినిధి బృందం అక్టోబర్‌లో హైదరాబాద్ రానుంది. లండన్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఇవాళ లివర్‌పూల్ సిటీ డెవలప్‌మెంట్ విభాగానికి చెందిన సుసాన్ ఫిన్నెగాన్, నూలా గల్లాఘర్, లివర్‌పూల్ ఫుట్‌బాల్ క్లబ్‌కు చెందిన పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు.

తెలంగాణ గ్లోబల్? సమ్మిట్?కు రండి లండన్‌లోని ప్రఖ్యాత ఇంపీరియల్ కాలేజీని సీఎం సలహాదారు రామకృష్ణారావు సందర్శించారు. ఇంపీరియల్ కాలేజీ చీఫ్ ఆఫ్ స్టాఫ్, అమాండా వోల్తుయిజెన్, దక్షిణాసియా సీనియర్ ఇంటర్నేషనల్ రిలేషన్స్ మేనేజర్ రొసాన్నా గిల్లెస్పీతో రామకృష్ణారావు సమావేశమయ్యారు. హైదరాబాద్‌లో షార్ట్ టర్మ్ కోర్సులు, ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ కార్యక్రమాలు నిర్వహించే అవకాశాలను పరిశీలిస్తామని అమాండా తెలిపారు. పరిశోధన రంగంలో భాగస్వామ్యం విద్యార్థులు, అధ్యాపకుల మార్పిడి కార్యక్రమాలపై కూడా తెలంగాణతో కలిసి పనిచేసేందుకు ఆసక్తి చూపారు. డిసెంబరులో జరగనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్?కు రావాలని ఇంపీరియల్ కాలేజీ ప్రతినిధులను రామకృష్ణారావు ఆహ్వానించారు.

# న్యాయ వ్యవస్థలే వెన్నెముక



**⏭ సీజేఐ సూర్యకాంత్**

**టీ మీడియా, ఆగస్టు 22, ఢిల్లీ బ్యూరో :** స్థిరమైన ఆర్థిక వృద్ధి కేవలం భౌగోళిక లేదా ముడి సహజ వనరులపై మాత్రమే కాకుండా సంస్థాగత స్థిరత్వం, విశ్వాసం, సామర్థ్యంపై ఎక్కువగా ఆధారపడి ఉంటుందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ తెలిపారు. బ్రిక్స్ ప్లస్ దేశాలు మానవాళిలో 40శాతానికి పైగా, ప్రపంచ పీపీపీ ఉత్పత్తిలో దాదాపు 40శాతం వాటాను కలిగి ఉన్నాయని చెప్పారు. వేగవంతమైన ఆర్థిక పురోగతికి పటిష్ఠమైన న్యాయ వ్యవస్థలే వెన్నెముక అని పేర్కొన్నారు. ఈ క్రమంలో చట్టబద్ధమైన పాలనకు సంబంధించిన 'న్యాయనామిక్స్', 'న్యాయసేతు' అనే పదాలను పరిచయం చేశారు.సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ శనివారం ఢిల్లీలో జరిగిన 11వ బ్రిక్స్ ప్లస్ లీగల్ ఫోరంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 'న్యాయ సేతు' (న్యాయ వారధి), 'న్యాయఆర్థిక శాస్త్రం' (న్యాయనామిక్స్) అనే కాన్సెప్ట్‌లను పరిచయం చేశారు. బ్రిక్స్ ప్లస్ దేశాలలో చట్టపరమైన, ఆర్థిక శక్తిని ఏకీకృతం చేసేందుకు 'న్యాయనామిక్స్', 'న్యాయ సేతు' దార్శనికత గురించి వివరించారు. 'బహుధ్రువ ప్రపంచంలో చట్టబద్ధ పాలన' అనే అంశంపై జరిగిన ప్రారంభ ప్లీనరీలో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ఈ మేరకు వ్యాఖ్యానించారు.

**భారత్ అధ్యక్షతన బ్రిక్స్ సదస్సు**

2012, 2016, 2021లలో భారత్ బ్రిక్స్ సదస్సుకు అధ్యక్షత వహించింది. 2026లో నాలుగోసారి ఈ శిఖరాగ్ర సదస్సుకు అధ్యక్షత వహించనుంది. ఈ నేపథ్యంలో ప్రముఖ న్యాయ ప్రముఖుల నుంచి ఈ వ్యాఖ్యలు వెలువడ్డాయి. స్థితిస్థాపకత, ఆవిష్కరణ, సహకారం, సుస్థిరత కోసం నిర్మాణం' అనే ఇతివృత్తంతో ఇండియా బ్రిక్స్ సదస్సుకు అధ్యక్షత వహించనుంది. కాగా, బ్రిక్స్ కూటమిలో 2024లో ఇరాన్‌తోపాటు ఈజిప్టు, ఇథియోపియా, యూఏఈ దేశాలు చేరాయి. 2025లో ఇండోనేసియా కూడా బ్రిక్స్ కూటమిలో భాగమైంది. దీంతో ప్రస్తుతం పూర్తిస్థాయి బ్రిక్స్ సభ్యదేశాల సంఖ్య 11కు చేరుకుంది.

# భవనం కూలి ఇద్దరు మృతి

**⏭ పరిశీలించిన హైడ్రా కమిషనర్**

**టీ మీడియా, ఆగస్టు 22, హైదరాబాద్ బ్యూరో :** హైదరాబాద్ నగరంలోని గచ్చిబౌలి అంజయ్యనగర్?లో నిర్మాణంలో ఉన్న ఏడంతస్తుల భవనం ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ ఘటనలో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. ప్రమాద సమాచారం అందుకున్న ఫైర్, డీఆర్?ఎఫ్? సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల కింద నుంచి రెండు మృతదేహాలను వెలికి తీశారు. నాలా పక్కనే 50 గజాల స్థలంలో నిర్మాణం చేపట్టిన ఈ బిల్డింగ్ ఒక్కసారిగా కుప్పకూలడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ఈ ప్రమాదంలో మృతులను ఉమేశ్? కారె, మోపత్?గా పోలీసులు గుర్తించారు. మధ్యప్రదేశ్?కు చెందిన వీరు టైల్స్? పనులు చేస్తూ కొండాపూర్?లో నివాసం ఉంటున్నట్లుగా గుర్తించారు. ప్రమాజం జరిగిన స్థలాన్ని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న భవనాలను కూల్చేస్తామని ఆయన స్పష్టం చేశారు.కొద్ది రోజుల్లో ఈ భవనాలన్నీ కూల్చేస్తాం : ఘటనాస్థలాన్ని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. 50 గజాల్లో ఏడంతస్తులు కట్టారని,



దానిపైన పెంట్?హౌస్? కూడా వేస్తున్నారన్నారు. భవనం కూలి ఇద్దరు చనిపోయారని వివరించారు. అంజయ్యనగర్‌లో ఇలాంటి భవనాలు చాలా ఉన్నాయన్నారు. ఇక్కడి భవనాల్లో చాలావాటికి సెట్‌బ్యాక్‌లు లేవని రంగనాథ్ తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న భవనాలను కూల్చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఇక్కడి భవనాలు హాస్టల్స్ కోసం వాడుతున్నారన్నారు. బిల్డర్ సాజిద్ కట్టే భవనాలన్నీ ఇలాగే ఉన్నాయని స్థానికులు చెప్తున్నారన్నారు. కొద్ది రోజుల్లో ఈ భవనాలన్నీ కూల్చేస్తామని తెలిపారు. ఈ భవనాలన్నీ ఖాళీ చేయాలని యజమానులకు సూచిస్తున్నామని చెప్పారు. నాలాను ఆక్రమించి భవనాలను ఇష్టానుసారంగా కట్టారని రంగనాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అంజయ్యనగర్‌లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామన్నారు.

ఘటనా స్థలాన్ని (మిగతా 2లో)

# ఖాళీగా 8.7 కోట్ల మంది యువత

(మొదటి పేజీ తరువాయి)
మార్గాలు, ఆర్థిక సహాయం అందించాల్సిన అవసరం ఉందని నీతి ఆయోగ్ పేర్కొంది. సంపాదిస్తూనే చదువుకునే అవకాశాలు కల్పించడం అత్యంత కీలకం అని స్పష్టం చేసింది.

**వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవాలంటే ఇలా చేయాల్సిందే!**

2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా (వికసిత్ భారత్) మార్చాలనే లక్ష్యం సాధించాలంటే– దేశంలోని యువత నిరంతరం నేర్చుకుంటూ, సంపాదిస్తూ, తమ నైపుణ్యాల్ని మరింత మెరుగుపర్చుకుంటూ ముందుకు సాగేలా చేయాలని నీతి ఆయోగ్ స్పష్టం చేసింది. ఈ లక్ష్యసాధనలో నైపుణ్యాభివృద్ధే కేంద్ర బిందువు అని, ఇదే అత్యంత కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొంది. 2014–15 నుంచి ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 7.67 కోట్లకుపైగా వ్యక్తులకు నైపుణ్య శిక్షణ ఇచ్చినట్లు నీతి ఆయోగ్ తన నివేదికలో వెల్లడించింది. అయితే ఈ 15–29 ఏజ్ గ్రూప్‌లో ఇంకా సుమారు 8.7 కోట్ల మంది యువత ఇంకా చదువు, ఉద్యోగం, నైపుణ్య శిక్షణకు దూరంగా ఉన్న నేపథ్యంలో వారికి కూడా అందుబాటులో ఉండే శిక్షణ, ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాల్ని మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్న ఆవశ్యకతను నొక్కిచెబుతోంది.

# భవనం కూలి ఇద్దరు మృతి

(మొదటి పేజీ తరువాయి)
పరిశీలించిన సీఎంసీ కమిషనర్ భవనం కూలి ఆ శిథిలాలు పక్కనే ఉన్న మరో అపార్ట్?మెంట్?పై పడటంతో ఇద్దరు వృద్ధులు గాయపడ్డారు. అపార్ట్?మెంట్ గోడలు సైతం ధ్వంసమయ్యాయి. పక్కనే ఉన్న ఓ హాస్టల్? విద్యార్థులు భయంతో కేకలు వేస్తూ బయటకు పరుగులు తీశారు. మరోవైపు ఘటనా స్థలాన్ని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, సీఎంసీ కమిషనర్ సృజన పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. సహాయక చర్యలు వేగవంతం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఇంకా శిథిలాల కింద ఎవరైనా చిక్కుకొని ఉన్నారేమోనన్న అనుమానంతో ముమ్మరంగా సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. ఒకవేళ సాయంత్రం సమయంలో ఈ ప్రమాదం జరిగి ఉంటే ప్రాణనష్టం అధికంగా ఉండేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఎన్డీఆర్?ఎఫ్, ఫైర్?, పోలీసులు భవన శిథిలాలను తొలగిస్తున్నారు.

**బిల్డర్ కోసం గాలింపు!**

జీహెచ్ఎంసీ నిబంధనలకు విరుద్ధంగా అనుమతి లేకుండా బిల్డింగ్? నిర్మించారని, నాణ్యతకు తిలోదకాలు ఇచ్చారని స్థానికులు ఆరోపిస్తున్నారు. సరైన ప్రమాణాలు లేకుండా తక్కువ వ్యవధిలోనే నిర్మించడం వల్లనే పేకమేడలా కూలిపోయిందని స్థానికులు పేర్కొంటున్నారు. మరోవైపు, ఈ భవనం నిర్మాణం చేస్తున్న బిల్డర్ సాజిద్ కోసం పోలీసులు గాలిస్తున్నట్లు తెలిసింది. ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

# రేషన్ కార్డు లేకపోయినా సన్న బియ్యం..

**టీ మీడియా, ఆగస్టు 22, అమరావతీ బ్యూరో :**
ఏపీలోని ప్రజలకు కూటమి సర్కార్ శుభవార్త అందించింది. రేషన్ కార్డు లేనివారికి కూడా సన్నబియ్యం అందించాలని నిర్ణయం తీసుకుంది. మార్కెట్లో బియ్యం ధరలు భారీగా పెరుగుతుండటంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలపై భారం పడుతోంది. దీనిని తగ్గించేందుకు ప్రభుత్వం రేషన్ కార్డుతో సంబంధం లేకుండా సామాన్యులకు సన్న బియ్యం పంపిణీకి రెడీ అయింది. కేవలం ఆధార్ కార్డు చూపించి ఈ బియ్యం తీసుకోవచ్చు. సన్న బియ్యం పంపిణీ కోసం రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం రైతు బజార్లు, రైస్ మిల్లుల వద్ద ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసింది. ఈ కౌంటర్ల ద్వారా సన్న బియ్యం 10 కిలోలు అతి తక్కువ ధరకే విక్రయిస్తారు. ఆగస్ట్ తొలివారం నుంచే ఈ విధానం అమలు చేస్తుండగా.. తొలుత రేషన్ కార్డు ఉన్నవారికి మాత్రమే అమలు చేశారు. ఇప్పుడు అందరికీ వర్తింపచేస్తున్నారు.



**కిలో రూ.50కే సన్న బియ్యం**

ప్రస్తుతం బయట రిటైల్ మార్కెట్లో నాణ్యమైన సన్నబియ్యం కిలోకు రూ.60 నుంచి రూ.65 మధ్య పలుకుతోంది. ఇటీవల ధరలు భారీగా పెరగడంతో సామాన్యులు ఇబ్బందులు పడుతున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం బీపీటీ స్టీమ్డ్ రైస్ కిలో రూ.52 చొప్పున విక్రయించాలని నిర్ణయించగా.. బీపీటీ ముడి(రా రైస్) బియ్యం కిలోకు రూ.50 చొప్పున విక్రయించాలని నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని 130 రైతు బజార్లతో పాటు రైస్ మిల్లుల వద్ద వీటిని అందించేందుకు ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసింది. అయితే కొన్ని ప్రాంతాల్లో ఎక్కువ స్థాయిలో కొనుగోళ్లు జరగడం లేదు. ఆధార్ ధృవీకరణను తప్పనిసరి చేయడంతో టెక్నికల్ సమస్యలు తలెత్తుతున్నాయి. సర్వర్లు పనిచేయకపోవడంతో బియ్యం అందించడంలో జాప్యం జరుగుతోంది. దీంతో కుటుంబానికి 25 కిలోల బస్తా అందించాలని డిమాండ్ చేస్తున్నారు. తొలుత రేషన్ కార్డు ఉన్నవారికి మాత్రమే అందించాలని నిర్ణయించడంతో ఎలాంటి ఇబ్బందులు రాలేదు. ఆ తర్వాత ఆధార్ వ్యవస్థ తీసుకురావడంతో సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయి.

**మినీ మార్టులు ఏర్పాటు**

అటు ఏపీ ప్రభుత్వం రాష్ట్రంలో మినీ మార్టులు ఏర్పాటు చేస్తోంది. సూపర్ మార్కెట్ల తరహాలోనే ఉంటే ఈ మార్టులో తక్కువ ధరకే నాణ్యమైన నిత్యావసర సరుకులను అందిస్తోంది. దాదాపు 250కిపైగా వస్తువులను విక్రయిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా వెయ్యికిపైగా మార్టులను ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతున్నారు. మార్కెట్ ధరలతో పోలిస్తే ఇక్కడ ప్రతీ వస్తువులు అతి తక్కువ ధరకే లభిస్తోంది. రేషన్ డీలర్లకు ఈ మార్టుల బాధ్యతలను అప్పగిస్తున్నారు. దీని వల్ల రేషన్ డీలర్లకు కూడా ఆదాయం పెరుగుతుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రేషన్ వ్యవస్థలో అనేక మార్పులు తీసుకొచ్చింది. కొత్తగా స్మార్ట్ రేషన్ కార్డులను జారీ చేసింది.

# స్ట్రీట్ ఫుడ్ స్టాళ్లు, లగ్జరీ హోటళ్లు, కేఫ్‌లు



- **లవర్స్‌తో కిక్కిరిసిపోతున్న గురునానక్ కాలనీ రోడ్లు**

**టీ మీడియా, ఆగస్టు 22,విజయవాడ :**
కనకదుర్గమ్మ గుడి, ప్రకాశం బ్యారేజ్‌కి బెజవాడ ఎంత ఫేమస్సో ఆంధ్రా వంటకాలకూ అంతే క్రేజ్. ఇప్పుడీ ఫుడ్ కల్చర్‌లోకి మరో అడ్రస్ వచ్చి చేరింది. అదే గురునానక్ కాలనీ. సాంప్రదాయ వంటలకు డిఫరెంట్ ఫ్లేవర్స్‌ను జోడిస్తూ కొత్త ట్రెండ్ సెట్ చేస్తోంది. సాయంత్రం అయిందంటే చాలు రోడ్లన్నీ ఫుడ్ లవర్స్‌తో కిక్కిరిసిపోతాయి. ఘుమఘుమలాడే బిర్యానీ సువాసనలు, హాట్ హాట్ టిఫిన్స్‌తో నోరూరిస్తాయి. అందుకే ఈ స్పాట్ విజయవాడలో మోస్ట్ హ్యాపెనింగ్, ట్రెండీ ఫుడ్ హబ్‌గా మారిపోయింది.ఏంటి బ్రో ఈ వీకెండ్ ప్లాన్స్ ఏంటి? అని యువతను అడిగితే ఇంకేముంది గురునానక్ కాలనీకి పోదాం పద అంటారు. ఎందుకంటే ఇప్పుడు ఈ ప్రాంతం ఫుడ్ అడ్డాగా మారింది. చిన్న బండి నుంచి లగ్జరీ హోటళ్ల వరకు టీ కొట్టు నుంచి కేఫ్ వరకు అన్నీ ఒకే దగ్గర కొలువుదీరాయి. భోజన ప్రియులను ఆకర్షించేందుకు వినూత్న పేర్లతో స్వాగతం పలుకుతున్నాయి. కిలోమీటర్ పరిధిలోనే 30 నుంచి 40 వరకు రెస్టారెంట్లు, ఫుడ్ జాయింట్లున్నాయి. డిఫరెంట్ ఫ్లేవర్స్‌తో వీధులన్నీ ఘుమఘుమలాడుతూ ఫుడ్ లవర్స్‌ను అయస్కాంతంలా ఆకర్షిస్తున్నాయి.

వెజ్? టూ నాన్?వెజ్ రుచుల సమాహారం ఒక్కో రెస్టారెంట్, ఒక్కో ప్రత్యేకమైన మెనూతో కస్టమర్లను ఫిదా చేస్తోంది. వైవిధ్యమైన వంటకాలను వండి వడ్డిస్తున్నారు. సాంప్రదాయ తెలుగు రుచులైన ఇడ్లీ, దోసెల నుంచి జెన్‌జీ ఇష్టపడే బర్గర్లు, పిజ్జాలు, మోమోస్, మాక్‌టైల్స్ ఇక్కడ దొరుకుతాయి. వెజ్ టూ నాన్‌వెజ్ మండి నుంచి చాట్ వరకు, కాఫీ నుంచి కాంటినెంటల్ ఫుడ్ వరకు, రుచుల సమాహారంగా మారిపోయింది. ప్రత్యేకంగా ఇక్కడ దొరికే కుండ బిర్యానీ, దిల్‌ఖుష్ బిర్యానీకి సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. స్టార్టర్స్‌కూ ఫుల్ క్రేజ్. భీమవరం రొయ్యల వేపుడు, తందూరి కబాబ్స్, రాగి సంగటి, కొబ్బరి అన్నం తింటే ఆహా అనాల్సిందే.

రుచితో పాటు ధర అందుబాటులో సూపర్ ఆంబియన్స్‌తో సిట్టింగ్ స్పాట్స్ యువతకు తెగ నచ్చేస్తున్నాయి. వీకెండ్ వస్తే ఈ ప్రాంతమంతా జాతరను తలపిస్తుంది. ఫ్రెండ్స్, ఫ్యామిలీతో కలిసి చిల్ అవ్వడానికి పర్ఫెక్ట్ స్పాట్స్‌గా మారాయి. నచ్చినవి తింటూ కబుర్లు చెబుతూ మైమరిచిపోతున్నారు. తిన్న తర్వాత నోరు తీపి చేసుకోవడానికి డెజర్ట్స్, ఐస్‌క్రీమ్స్, మిల్క్ షేక్స్ కూల్‌కూల్‌గా సర్వ్ చేస్తున్నారు. రుచితో పాటు ధర కూడా అందరికీ అందుబాటులో ఉండటం మరో ప్లస్ పాయింట్. ఒకే ప్రాంతంలో ఎన్నో రుచులు, మరెన్నో కాన్సెప్ట్‌తో విజయవాడ ఫుడ్ మ్యాప్‌లో గురునానక్ కాలనీ ట్రెండ్ సెట్టర్‌గా నిలుస్తోంది. ఇంకెందుకు ఆలస్యం ఈ వీకెండ్ నచ్చిన వారితో వెళ్లి పసందైన విందును కడుపునిండా ఆరగించేయండి.

# మానవ అక్రమ రవాణా అవగాహన



**టీ మీడియా ,ఆగస్టు 22 ,కూసుమంచి:**
మానవ అక్రమ రవాణా, డ్రగ్ అబ్యూస్, సోషల్ మీడియా వినియోగం, వ్యక్తిగత భద్రతపై ప్రజ్వల ఫౌండేషన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో, కూసుమంచి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఆవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజ్వల ఫౌండేషన్ సీనియర్ కోఆర్డినేటర్ శ్రావ్య శృతి, అసిస్టెంట్ కోఆర్డినేటర్లు హరీష్, నాగరాణి విద్యార్థులకు సమగ్రంగా ఓరియంటేషన్ నిర్వహించారు. మానవ అక్రమ రవాణా అంటే ఏమిటి, దానికి గురయ్యే బాధితులు ఎవరు, అక్రమ రవాణా ముఠాలు యువతను ఏ విధంగా ఆకర్షిస్తాయి, అనుమానాస్పద పరిస్థితులను ఎలా గుర్తించాలి వంటి ముఖ్యమైన అంశాలను వివరించారు. చెడు స్నేహాలు, ప్రలోభాలు లేదా ఒత్తిడి కారణంగా మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా జాగ్రత్త వహించాలని, డ్రగ్స్‌కు నో చెప్పండి -- ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించుకోండి" అనే సందేశాన్ని విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్,అధ్యాపకులు నంద్యాల సరిత, కే. సంతోష్, ఓ. సోమలింగం, వై. నరసింహారావు, బి. స్నేహమాల, ఎస్. రజిని, వై. విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డికి కొండా సురేఖ క్షమాపణ చెప్పాలి

- **కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు డిమాండ్?**



**టీ మీడియా, ఆగస్టు 22, హైదరాబాద్ బ్యూరో :**
సీఎం రేవంత్?రెడ్డిపై కొండా సురేఖ కుమార్తె సుష్మిత ఇటీవల చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్‌లో తీవ్ర స్థాయిలో చర్చకు దారి తీశాయి. ఈ విషయంలో కాంగ్రెస్? పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆ వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు తెలిపారు. రేవంత్?రెడ్డికి కొండా సురేఖ క్షమాపణలు చెప్పాలని డిమాండ్? చేశారు. ఈ వ్యాఖ్యలపై శుక్రవారం కాంగ్రెస్? ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవాళ కూడా కాంగ్రెస్? ప్రజాప్రతినిధులు మీడియా సమావేశం నిర్వహించి, కొండా సురేఖ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

**ఎలాంటి చర్యలకైనా పార్టీ సిద్ధం**

సీఎం రేవంత్?రెడ్డికి మంత్రి కొండా సురేఖ, ఆమె కుమార్తె క్షమాపణ చెప్పాలని విప్ విజయరమణారావు డిమాండ్? చేశారు. గౌరవనీయమైన పదవిలో ఉన్న వ్యక్తి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, కుమార్తె మాట్లాడితే బాధ్యత ఉండదా అని ప్రశ్నించారు. కొండా సురేఖ వివరణతో పార్టీ సంతృప్తి చెందకపోతే ఎలాంటి చర్య తీసుకోవడానికైనా పార్టీ వెనుకాడదని హెచ్చరించారు.

**మా టీమ్?పై కుట్ర జరుగుతోంది**

కొండా సురేఖ ఇప్పటికైనా ఆత్మవిమర్శ చేసుకోవాలని కాంగ్రెస్? పార్టీ విప్? ఆది శ్రీనివాస్ సూచించారు. కొండా సురేఖ, రాజగోపాల్‌రెడ్డి, చిన్నారెడ్డి ఎవరైనా పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడటం సరికాదన్నారు. 'కాంగ్రెస్ టీమ్ 66 మంది. మా టీమ్‌పై కుట్ర జరుగుతోంది, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మేము అండగా ఉన్నాం' అని ఆది శ్రీనివాస్? పేర్కొన్నారు.కేసీఆర్‌ను రేవంత్‌రెడ్డి గద్దె దింపారని, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని ప్రభుత్వ విప్?లు పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధిని ఆపేందుకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారన్నారు. కొండా సురేఖకు సొంత జిల్లా నాయకులతో కూడా సఖ్యత లేదని తెలిపారు.

# గ్యాస్ సరఫరా కోసం భారీ పైప్‌లైన్ ప్రాజెక్ట్







- **తెలంగాణకు లింక్**

**టీ మీడియా, ఆగస్టు 22,ఢిల్లీ బ్యూరో:**
దేశంలో ఎల్‌పీజీ సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వంటగ్యాస్ సరఫరాలో మౌలిక వసతులను విస్తరించే దిశగా సుమారు రూ.7 వేల కోట్ల వ్యయంతో 1,800 కిలోమీటర్ల మేర కొత్త ఎల్‌పీజీ పైప్‌లైన్ నెట్‌వర్క్ నిర్మించేందుకు గ్రీన్‌సిగ్నల్ లభించింది. ఈ ప్రాజెక్టుకు పెట్రోలియం అండ్ నేచురల్ గ్యాస్ రెగ్యులేటరీ బోర్డు ఆమోదం తెలిపినట్లు సమాచారం.

**తెలంగాణకు కీలక అనుసంధానం**

ఈ భారీ ప్రాజెక్టులో తెలంగాణకు కూడా చోటు దక్కింది. రాష్ట్రంలోని చర్లపల్లి నుంచి మహారాష్ట్రలోని నాగ్‌పూర్ వరకు 556 కిలోమీటర్ల పొడవైన ఎల్‌పీజీ పైప్‌లైన్ నిర్మించనున్నారు. ఈ మార్గం ద్వారా తెలంగాణకు వంటగ్యాస్ సరఫరా మౌలిక వసతులు మరింత బలోపేతం అయ్యే అవకాశం ఉంది. ఈ పైప్‌లైన్ నిర్మాణ బాధ్యతలను ప్రభుత్వ రంగానికి చెందిన +ూ×ూ చేపట్టనుంది. దేశంలోని వివిధ ప్రాంతాలకు ఎల్‌పీజీని వేగంగా, సురక్షితంగా తరలించేందుకు పైప్‌లైన్ వ్యవస్థ కీలకంగా మారనుంది.

**ఐదు రాష్ట్రాల మీదుగా పైప్‌లైన్లు**

కొత్తగా ఏర్పాటు చేయనున్న నెట్‌వర్క్ తెలంగాణతో పాటు మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, కర్ణాటక, గోవా రాష్ట్రాలను అనుసంధానించనుంది. ఇందులో మూడు ప్రధాన పైప్‌లైన్ మార్గాలను ప్రతిపాదించారు. ఉత్తరప్రదేశ్‌లోని ఝాన్సీ నుంచి ఉత్తరాఖండ్‌లోని సితార్‌గంజ్ వరకు 611 కిలోమీటర్ల పైప్‌లైన్ నిర్మించనున్నారు. అలాగే మహారాష్ట్రలోని షిక్రాపూర్ నుంచి గోవా, కర్ణాటకలోని హుబ్లీ వరకు 633 కిలోమీటర్ల మార్గాన్ని అభివృద్ధి చేయనున్నారు. మరోవైపు చర్లపల్లి--నాగ్‌పూర్ మార్గం తెలంగాణను జాతీయ ఎల్‌పీజీ పైప్‌లైన్ నెట్‌వర్క్‌తో మరింత బలంగా అనుసంధానించనుంది.

**7,700 నుంచి 9,500 కిలోమీటర్లకు**

ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఎల్‌పీజీ పైప్‌లైన్ నెట్‌వర్క్ సుమారు 7,700 కిలోమీటర్లు ఉన్నట్లు సమాచారం. కొత్త ప్రాజెక్టులు పూర్తయిన తర్వాత ఈ నెట్‌వర్క్ దాదాపు 9,500 కిలోమీటర్లకు విస్తరించనుంది. పైప్‌లైన్ ద్వారా ఎల్‌పీజీ రవాణా పెరగడం వల్ల రోడ్డు, రైలు మార్గాలపై ఆధారపడటం కొంత తగ్గే అవకాశం ఉంది. అదే సమయంలో దేశంలోని వినియోగ కేంద్రాలకు ఎల్‌పీజీని నిరంతరాయంగా తరలించేందుకు ఈ నెట్‌వర్క్ ఉపయోగపడనుంది.

**సరఫరా వ్యవస్థకు మరింత బలం**

దేశంలో ఎల్‌పీజీ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో నిల్వ కేంద్రాలు, బాట్లింగ్ ప్లాంట్లు, రవాణా వ్యవస్థల మధ్య సమర్థవంతమైన అనుసంధానం అవసరం. ఈ నేపథ్యంలో కొత్త పైప్‌లైన్ ప్రాజెక్టులు సరఫరా వ్యవస్థకు మరింత స్థిరత్వాన్ని తీసుకురావచ్చని అధికారులు భావిస్తున్నారు. ముఖ్యంగా తెలంగాణ సహా దక్షిణ, పశ్చిమ, ఉత్తర భారత ప్రాంతాల మధ్య ఎల్‌పీజీ రవాణా సామర్థ్యం పెరగనుంది.

# వివేక్ వ్యాఖ్యలను వక్రీకరించడం బీఆర్ఎస్ దివాళాకోరుతనం



**టీ మీడియా, ఆగస్టు 22, రామకృష్ణాపూర్:** పాలిటెక్నిక్ విద్యార్థుల ఆందోళనలను అడ్డుపెట్టుకుని బీఆర్ఎస్ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తోందని క్యాతనపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వొడ్నాల శ్రీనివాస్ శనివారం ఆర్కేపీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఏఐ,రోబోటిక్స్ వంటి ఆధునిక నైపుణ్యాలు అందించేందుకే ప్రభుత్వం సంస్కరణలు తెస్తోందన్నారు.మంత్రి వివేక్ వెంకటస్వామి స్వయంగా విద్యార్థులను కలిసి భరోసా ఇచ్చారని,ఆయన మాటలను వక్రీకరించడం బీఆర్ఎస్ దివాళాకోరుతనానికి నిదర్శనమన్నారు.జీవో 97 ద్వారా పాలిటెక్నిక్ వ్యవస్థను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో అనుసంధానం చేస్తున్నామని,లెటరల్ ఎంట్రీ ద్వారా బీటెక్ అవకాశం యథాతథంగా ఉంటుందని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో కౌన్సిలర్లు దాముక శిరీష, భీమ మల్లేష్, కూతురి ప్రభాకర్, గోపు రాజం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ హాస్టల్ భవనం నిర్మించాలి

● **పరిదళిత నాయకులు**

**టిమీడియా,ఆగష్టు 22,కురవి:**
ఎస్సీ హాస్టల్ కు శాశ్వత భవనాన్ని నిర్మాణ నిర్మించాలని జిల్లా కలెక్టర్ కి వినతి పత్రంఅందజేయనున్నట్లు దళిత నాయకులు దళిత రత్న, వార్డు సభ్యులు దైద భద్రయ్య , మాజీ వార్డు సభ్యులు ఇరుగు వెంకన్న , తెలంగాణ ఉద్యమకారులు కిన్నెర మల్లయ్య లు ఆన్నారు.మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్ ( గర్ల్స్) భవనాన్ని శనివారం వారు సందర్శించారు.హాస్టల్ వార్డెన్ ను విద్యార్థుల ఆహారం మెనూ, వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిథిలావస్థకు చేరిన ఇంటిలో విద్యార్థునుల ఏలా తింటున్నారు...ఏలా నిద్రిస్తున్నారనిపరిస్థితి చూసి ఆవేదన వ్యక్తం చేశారు..ఇక్కడ పరిస్థితులనుడోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రునాయక్, జిల్లా



కలెక్టర్ ,రాష్ట్ర గిరిజన డైరెక్టర్ ,ఎస్సీ కమీషన్ ల దృష్టికి తీసుకెళ్తామని నూతన భవన నిర్మాణం చేపట్టే వరకు పోరాటం చేస్తామని వారు అన్నారు.

# నేరాలకు తావులేకుండా సంతోషంగా బతకాలి




● **హైకోర్టు న్యాయమూర్తి, నగేష్ భీమపాక**

**టీ మీడియా,ఆగస్ట్22, మందమర్రి**
సమాజంలో తోటి వారిని గౌరవించుకుంటూ, నేరాలకు తావులేకుండా సంతోషంగా బ్రతకాలని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పరిపాలన న్యాయమూర్తి నగేష్ భీమపాక అన్నారు. శనివారం మంచిర్యాల జిల్లాలోని మందమర్రి పట్టణంలో ఏర్పాటు చేసిన కోర్ట్ ఆఫ్ జూనియర్ సివిల్ జడ్జ్ – కమ్ – జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు ప్రారంభ కార్యక్రమానికి మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు ఎ.వీరయ్య, శారదా దేవి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల జిల్లా రెండవ అదనపు సీనియర్ సివిల్ జడ్జ్, మందమర్రి కోర్ట్ ఆఫ్ జూనియర్ సివిల్ జడ్జ్ – కమ్ – జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు ఇంచార్జ్ జడ్జ్ కె.నిరోష, రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, మందమర్రి సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ, మంచిర్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొత్త సత్తయ్యలతో కలిసి హాజరై గౌరవ వందనం స్వీకరించి మొక్కలు నాటిన అనంతరం మూడు మతాల పెద్దల సమక్షంలో కోర్టు భవనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి మాట్లాడుతూ.. కోర్టు భవనాన్ని ప్రారంభించే కార్యక్రమాన్ని పండుగలా జరుపుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ.. జిల్లాలోని మందమర్రి, బెల్లంపల్లి పట్టణాలలో కోర్టు భవనాలను ప్రారంభించడం ద్వారా కేసుల పరిష్కారం మరింత వేగవంతం అవుతుందన్నారు. జిల్లాలో అవసరమైన న్యాయస్థానాలు, న్యాయమూర్తులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, ప్రభుత్వ ప్లీడర్లు, అందుబాటులో ఉన్నారని, కేసుల పరిష్కారంలో తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. అంతకుముందు మందమర్రి మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయస్థానాల అధికారులు, సిబ్బంది, బార్ అసోసియేషన్ ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 50 గజాల స్థలంలో ఎన్ని అంతస్తులు కట్టాలి?

● **రూల్స్ ఏం చెబుతున్నాయ్..?**

**టీ మీడియా ,ఆగస్టు 22, హైదరాబాద్ :**
గచ్చిబౌలిలోని అంజయ్యనగర్‌లో నిర్మాణంలో ఉన్న ఏడంతస్తుల భవనం ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ ప్రమాదంలో ఇద్దరు మృతిచెందారు. నాలా పక్కనే 50 గజాల చిన్న స్థలంలో ఇంత భారీ నిర్మాణం చేపట్టడంతోనే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు చెబుతున్నారు. ఈ ఘటనలో మృతులను ఉమేశ్ కారే (34), మోవత్ (42)గా పోలీసులు గుర్తించారు. మధ్యప్రదేశ్‌కు చెందిన వీరిద్దరూ టైల్స్ కార్మికులుగా పనిచేస్తూ కొండాపూర్‌లో ఉంటున్నట్లు పోలీసులు తెలిపారు. నిర్మాణం పూర్తయి అద్దెలకు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్న ఈ భవనం ఈ మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో కుప్పకూలడంతో.. ఆ శిథిలాలు పడి పక్కనే ఉన్న మరో అపార్ట్‌మెంట్‌లో ఇద్దరు వృద్ధులు గాయపడ్డారు. ఒకవేళ సాయంత్రం సమయంలో ఈ ప్రమాదం జరిగి ఉంటే మాత్రం ప్రాణ నష్టం అధికంగా ఉండేదని స్థానికులు చెబుతున్నారు.

50 గజాల్లో ఎన్ని అంతస్తులు కట్టుకోవచ్చు?

అయితే హైదరాబాద్‌లో చిన్న స్థలంలో ఇల్లు నిర్మించాలనుకునేవారికి అంతస్తుల విషయంలో అనేక సందేహాలు ఉంటాయి. ముఖ్యంగా 50 గజాల స్థలంలో ఎన్ని అంతస్తులు నిర్మించవచ్చనే ప్రశ్నకు ప్రభుత్వ నిబంధనలు స్పష్టమైన పరిమితులు విధిస్తున్నాయి. ప్రస్తుతం తెలంగాణలో భవన నిర్మాణ అనుమతులు ప్రధానంగా విధానం ద్వారా అమలవుతున్నాయి. 75 చదరపు గజాల వరకు ఉన్న నివాస ప్లాట్లకు గ్రౌండ్ లేదా గ్రౌండ్+1 అంతస్తు నిర్మాణానికి ప్రత్యేక మినహాయింపు ఉంది. అయితే ఆ నిర్మాణాన్ని ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేయడం తప్పనిసరి.అంటే 50 గజాల స్థలంలో నేరుగా 7 అంతస్తుల భవనం నిర్మించడానికి సాధారణ అనుమతి లేదు. 75 గజాల వరకు ఉన్న ప్లాట్లకు



గ్రౌండ్+1 వరకు మాత్రమే ఈ ప్రత్యేక రిజిస్ట్రేషన్ మినహాయింపు వర్తిస్తుంది. అంతకంటే ఎక్కువ అంతస్తులు నిర్మించాలంటే సంబంధిత భవన నిబంధనలకు అనుగుణంగా ప్రత్యేక అనుమతి అవసరం. లో ప్రస్తుతం ఉన్న నిర్మాణ కేటగిరీల ప్రకారం 75 చదరపు గజాల నుంచి 240 చదరపు గజాల వరకు కొన్ని నివాస నిర్మాణాలకు స్టిల్ట్+2 లేదా గ్రౌండ్+1 పరిధిలో అనుమతులు ఉన్నాయి. 50 చదరపు మీటర్లకు పైగా, 500 చదరపు మీటర్ల వరకు ఉన్న ప్లాట్లకు కొన్ని సందర్భాల్లో స్టిల్ట్+3/గ్రౌండ్+2 వరకు తక్షణ అనుమతి కేటగిరీ చూపుతోంది. అయితే ప్లాట్ పరిమాణం ఒక్కటే నిర్ణయాత్మకం కాదు; రోడ్డు వెడల్పు, సెట్‌బ్యాక్‌లు, జోనింగ్, భవనం ఎత్తు, పార్కింగ్ తదితర నిబంధనలు కూడా వర్తిస్తాయి.

7 అంతస్తులు నిర్మించాలంటే?

అందువల్ల 50 గజాల స్థలంలో 7 అంతస్తులు కట్టేందుకు ఫీజు చెల్లిస్తే అనుమతి వస్తుంది అనుకోవడం తప్పు. ప్లాట్ పరిమాణం, రోడ్డు వెడల్పు, జోన్, ప్రతిపాదిత ఎత్తు, సెట్‌బ్యాక్‌లు, పార్కింగ్, ఫైర్ సేఫ్టీ, స్ట్రక్చరల్ నిబంధనలు అన్నీ అనుకూలంగా ఉన్నప్పుడే అనుమతి పరిశీలనకు వస్తుంది. 2026లో తెలంగాణ ప్రభుత్వం బిల్డింగ్ రూల్స్‌లో తాజా సవరణలు కూడా జారీ చేసినందున, నిర్మాణానికి ముందు తాజా నిబంధనల ప్రకారం అధికారిక ఆమోదం తీసుకోవడం అత్యంత కీలకం.

# పెరిక సింగారంలో



● **త్రాగునీటి బోరు మోటర్లు ప్రారంభం**

**టీ మీడియా ,ఆగస్టు 22, కూసుమంచి :**
ప్రజల దాహార్తిని తీర్చేందుకు కూసుమంచి మండలం పెరిక సింగారం గ్రామంలో ఎస్ డి ఎఫ్ నిధుల నుండి 9 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన బోరు మోటార్లను రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూసుమంచి క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి శనివారం ప్రారంభించారు. త్రాగునీటి సమస్యని తెలుసుకున్న మంత్రి కృషితో ఈ బోరు మోటార్ల నిర్మాణం జరగడం పట్ల ప్రజలు మంత్రికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బజ్జూరి వెంకట్ రెడ్డి మాజీ ఎంపీపీలు బానోతు శ్రీనివాస్ నాయక్ జూకూరి గోపాల్ రావు మాజీ మండల పార్టీ అధ్యక్షులు బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కంచర్ల పవన్ రెడ్డి చాట్ల పరుశు రాంసర్పంచ్ కందునూరి మంగమ్మ మల్లేశ్వరరావు ఉప సర్పంచ్ పెరిక జయమ్మ వెంకటేశ్వర్లు గ్రామ కార్యదర్శి సుస్మిత మేడం మార్కెట్ కమిటీ డైరెక్టర్ తిప్పని సరోజన గ్రామ వార్డు సభ్యులు పత్తి వెంకటేశ్వర్లు ఈర్ల నరేష్ కందునూరి లక్ష్మీనారాయణ వాసంశెట్టి చెన్నమ్మ గ్రామ నాయకులు సంద్ర ఉపేందర్ కందునూరి ఏడుకొండలు కోటయ్య గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఫార్మా కంపెనీలో పేలిన రియాక్టర్

● **ఇద్దరు కార్మికుల మృతి**

● **మరో 10 మందికి గాయాలు**

**టీ మీడియా, ఆగస్టు 22, యాదాద్రి భువనగిరి :**
యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండల పరిధి దోతిగూడెం గ్రామంలోని హెజిలో ఫార్మా కంపెనీలో శుక్రవారం అర్ధరాత్రి ప్రమాదం చోటు చేసుకుంది. రియాక్టర్ పేలడంతో భారీ శబ్దాలు వచ్చాయి. మంటలు పెద్ద ఎత్తున ఎగిసిపడ్డాయి. ఈ ఘటనలో ఇద్దరు కార్మికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో 9 మంది కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు.

భారీ శబ్దాలతో పేలిన రియాక్టర్

స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, హెజిలో ఫార్మా కంపెనీలో భారీ శబ్దంతో రియాక్టర్ పేలడంతో గ్రామస్థులు భయంతో ఉలిక్కిపడ్డారు. ఇళ్ల నుంచి బయటకు వచ్చి చూసేసరికి పరిశ్రమ నుంచి భారీ ఎత్తున మంటలు ఎగిసిపడటం గమనించారు. పరిశ్రమ యాజమాన్యం అప్రమత్తం అయ్యి అగ్నిమాపక యంత్రాలతో మంటలను అదుపులోకి తెచ్చారు. ప్రమాదం జరిగిన ఘటనా స్థలంలో 10 మందికి పైగా ఉన్నారని అక్కడే పని చేసే ఇతర కార్మికులు తెలిపారు. వారిలో ఇద్దరు చనిపోగా, 9 మంది గాయాలయ్యాయని, క్షతగాత్రులను వెంటనే అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారని వివరించారు. ఇదే పరిశ్రమలో 3 నెలల వ్యవధిలోనే ఇది రెండో ప్రమాదం కావడంతో గ్రామస్థులు భయాందోళనకు గురవుతున్నారు.

మృతులు, క్షతగాత్రుల వివరాలు

నల్గొండ జిల్లా పెద్దవూర మండలం చిన్నగూడెం గ్రామానికి చెందిన చెన్ను నాగిరెడ్డి (31), ఖమ్మం జిల్లా చౌడారం గ్రామానికి చెందిన నాగనబోయిన నరేశ్? కుమార్ (29) మృతి చెందగా, రాణబోతు రాజశేఖర్ రెడ్డి (38), శ్రీహరి మేడ (27), చెన్నారెడ్డి శివకుమార్ రెడ్డి (30), మారెళ్ల యోహాన్ (26), వేదుల చెన్న కేశవులు (38) యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కంబంపాటి యేసుదాసు (25), దూడల శివశంకర్ (28), శాకేటి గణేశ్? (30), పెంట్యాల రవి(42)లకు హైదరాబాద్?లోని సన్‌షైన్ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

ఈ కంపెనీలను మూసేయాలి

ఇదిలా ఉండగా, హెజిలో కంపెనీ గేటు ముందు అంతమ్మగూడెం, దోతిగూడెం గ్రామస్థులు ధర్నాకు దిగారు. కంపెనీలో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5



కోట్ల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు చర్యలు తీసుకోవటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రాజా బహదూర్ వెంకట్రామా రెడ్డి సేవలు చిరస్మరణీయం



**టీ మీడియా,ఆగస్ట్22, మహబూబ్‌నగర్ :**
హైదరాబాద్ నగర తొలి పోలీస్ కమిషనర్, విద్యావేత్త, సామాజిక సంస్కర్త కొత్వాల్ రాజా బహదూర్ వెంకట్రామా రెడ్డి సేవలు చిరస్మరణీయమని మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని 22వ డివిజన్ పద్మావతి కాలనీలో శనివారం రాజా బహదూర్ వెంకట్రామా రెడ్డి 157వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్‌రెడ్డి, మూఢ చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, గ్రంథాలయ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి తదితరులు హాజరై వెంకట్రామా రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల నుంచి హైదరాబాద్‌కు వచ్చే పేద విద్యార్థులకు వసతి, విద్య అందించాలనే ఉద్దేశంతో అబిడ్స్‌లో 'రెడ్డి హాస్టల్'ను స్థాపించిన మహనీయుడు రాజా బహదూర్ వెంకట్రామా రెడ్డి అని కొనియాడారు. ఆయన కృషి వల్ల ఎందరో మేధావులు, నాయకులు ఉన్నత స్థాయికి ఎదిగారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రతాప్ గౌడ్, మైత్రి యాదయ్యతో పాటు స్థానిక నాయకులు, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, యువకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికే ఓటు హక్కు కల్పిస్తాం



**⏭|జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్**

**టీ మీడియా,ఆగస్ట్22, నాగర్ కర్నూల్:**
ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలు ఎలాంటి అపోహలకు గురికావద్దని, నోటీసులతో ఎవరు భయపడాల్సిన పనిలేదని అర్హులైన ఏ ఒక్కరి ఓటు హక్కు తొలగిపోకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ తెలిపారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2002 నాటి ఓటర్ల జాబితాను ప్రామాణికంగా తీసుకుని ప్రస్తుత ఓటర్ల వివరాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు.2002 జాబితాతో మ్యాపింగ్ కాని 13,216 మంది, ఇతర వివరాల పరిశీలనలో మరో 1,02,635 మంది కలిపి మొత్తం 1,15,851 మంది ఓటర్లను గుర్తించి నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. బీఎల్‌వోలతో క్షేత్రస్థాయిలో పరిశీలన జరుగుతోందన్నారు. నోటీసులు అందినంత మాత్రాన ఓటు తొలగించినట్లు కాదన్నారు. ఓటర్లు తమ నోటీసులను పరిశీలించి అవసరమైన పత్రాలను సమర్పించాలని, సందేహాలుంటే సంబంధిత బీఎల్‌వోలను సంప్రదించాలని అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఎస్ఐఆర్‌పై ప్రజలకు వాస్తవ సమాచారాన్ని చేరవేయడంలో మీడియా కీలక పాత్ర పోషించాలని కలెక్టర్ కోరారు. మరిన్ని సందేహాలకు టోల్ ఫ్రీ నెంబర్, మండల స్థాయిలో ఎంపీడీవో, ఎమ్మార్వో డివిజన్ స్థాయిలో ఆర్డీఓ, జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సి సెక్షన్, నేరుగా తాను కూడా అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. నోటీసుల అనంతరం హియరింగ్ ఆ తర్వాత కూడా ఓటరు జాబితాలో పేర్లు లేని వారికి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, రాష్ట్ర ఎన్నికల అధికారిని సవాల్ చేస్తూ ఓటు హక్కు పొందే అవకాశం ఉందన్నారు. అనాథలు, ఇతరుల ఓటు నమోదు అంశాన్ని ప్రత్యేక ప్యాకేజ్ కింద ఓటు నమోదు ప్రక్రియ జరుగుతుంది అన్నారు.

# రెండు లక్షల రూపాయల విలువైన డిజిటల్ టీవీల వితరణ

**టీ మీడియా,ఆగస్ట్22, ఖమ్మం:**
పరిధిలోని గోపాలపురం సెక్టర్ లో ఉన్న పది అంగన్వాడి పాఠశాలలకు డిస్టిక్ ఎన్నారై ఫౌండేషన్ టీవీలను వితరణగా అందజేసింది. విద్యార్థుల తొలి అడుగుపడే అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు పూర్వ ప్రాథమిక స్థాయి విద్యను అందించాలనే ధ్యేయం తో ఖమ్మం డి డబ్ల్యూ ఓ ప్రమీల, సి డి పిఓ వీర భద్రమ్మ, అభ్యర్థన మేరకు రెండు లక్షల విలువైన 10 టీవీలను అందజేశారు. గణేష్ బోనాల నిలయంలోని ఎన్నారై ఫౌండేషన్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో డిస్టిక్ ఎన్ఆర్ఐ ఫౌండేషన్ కేంద్ర సభ్యులు శ్రీ హరినాథ్ దొడ్డపనేని మాట్లాడుతూ విదేశాలలో స్థిరపడిన తాము ఇలాంటి సేవా కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నామని ఈ టీవీలను సక్రమంగా వినియోగించుకుని ఫలితాలను తెలియజేస్తే మరింత సహాయం చేయడానికి తాము ఎప్పుడు సహకరిస్తామని తెలియజేశారు. ఎన్నారై ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి శ్రీ బయ్యాన బాబు రావు గారు మాట్లాడుతూ స్థానికంగా ఖమ్మం చుట్టుపక్కల గ్రామాల్లో పుట్టిన తాము విదేశాలలో స్థిరపడినప్పటికీ మాతృభూమి మీద మమకారంతో సేవా కార్యక్రమాలు చేయడానికి ఎప్పుడు ముందుంటామని ప్రాథమిక విద్యలో




డిజిటల్ విద్యా విధానం ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న సిడిపిఓ శ్రీమతి వీరభద్రమ్మ గారు మాట్లాడుతూ తమ పరిధిలోని అంగనవాడి పాఠశాలలు చక్కటి నమోదుతో బోధన కావిస్తున్నారని ఇప్పుడు ఎన్నారై ఫౌండేషన్ ద్వారా వచ్చిన ఈ సదుపాయాన్ని మరింతగా ఉపయోగించుకుని వారి విద్యాభివృద్ధికి మరింత తోడ్పడుతామని సహకరించిన దాతలకు ధన్యవాదాలు తెలియజేస్తూ అన్నారు. ఈ కార్యక్రమంలో 40 మంది అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు. ఎన్ఆర్ఐ ఫౌండేషన్ అధ్యక్షులు బోనాల రామకృష్ణ , బండి నాగేశ్వరరావు, కొంగర పురుషోత్తం , దొడ్డపనేని కృష్ణారావు, ఖాదర్ బాబు గారు, ఆగన్వాడి ఉపాధ్యాయునిలు ఉమా నాగమణి ఇంకా అంగన్వాడి సూపర్వైజర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆళ్లపల్లి మండల ప్రజల కల సాకారం

**⏭|వాసం శ్రీకాంత్ హర్షం**

**టీ మీడియా, ఆగష్టు 22, ఆళ్లపల్లి:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గ పరిధిలోని ఆళ్లపల్లి మండలం నుంచి అనిశెట్టిపల్లి వరకు నూతన రోడ్డు నిర్మాణం మరియు అభివృద్ధి పనుల కోసం రూ. 30.21 కోట్లు మంజూరవ్వడం పట్ల ఆళ్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసం శ్రీకాంత్ తీవ్ర హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్న పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారి నిరంతర కృషి వల్లే ఈ భారీ నిధులు మంజూరయ్యాయని కొనియాడారు.నాణ్యమైన రోడ్డు నిర్మాణం, ఆధునిక మెషినరీతో పనులు, గ్రామాల అనుసంధానం బలోపేతం , ప్రజల ప్రయాణానికి సులభతరం.గిరిజన, ఏజెన్సీ ప్రాంతాల రవాణా సమస్యలను తీర్చేందుకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని, ఈ రోడ్డు నిర్మాణంతో మండలంలోని పలు గ్రామాలకు మెరుగైన రవాణా సౌకర్యం



అందుబాటులోకి వస్తుందని వాసం శ్రీకాంత్ తెలిపారు. అభివృద్ధికి మరో మైలురాయిగా నిలిచిన ఈ నిర్ణయానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు మండల ప్రజల తరపున ఎమ్మెల్యేకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# సీఎంపై అనుచిత వ్యాఖ్యలు సహించేది లేదు

**⏭|ఎమ్మెల్యే రాందాస్ నాయక్**

**⏭|కొండా సుష్మిత బహిరంగ క్షమాపణ చెప్పాలి**

**టీ మీడియా,ఆగస్ట్22,సింగరేణి(కారేపల్లి):**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి కొండా సుష్మిత చేసిన అనుచిత వ్యాఖ్యలను వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ తీవ్రంగా ఖండించారు.ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తిపై వ్యక్తిగతంగా కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం సరైన రాజకీయ సంస్కృతి కాదని మండిపడ్డారు.చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని కొండా సుష్మిత బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ విధానాలను,నాయకుల నిర్ణయాలను విమర్శించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందని,అయితే విమర్శలకు కూడా హద్దులు ఉండాలని రాందాస్ నాయక్ పేర్కొన్నారు.రాజకీయ విభేదాలను వ్యక్తిగత దూషణల స్థాయికి తీసుకెళ్లడం సరికాదన్నారు.సీఎం రేవంత్ రెడ్డి గౌరవాన్ని కించపరిచేలా ఎవరు మాట్లాడినా సహించేది లేదని స్పష్టం చేశారు.మరోవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనను అడ్డుకునేందుకు ప్రయత్నించడం రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని ఎమ్మెల్యే విమర్శించారు.రాష్ట్ర అభివృద్ధి,పెట్టుబడుల సాధన కోసం ముఖ్యమంత్రి విదేశీ పర్యటనలు చేపడుతుంటే వాటిని రాజకీయ కోణంలో అడ్డుకునే ప్రయత్నాలు చేయడం తెలంగాణ ప్రయోజనాలకు మంచిది కాదన్నారు.ఈ




విషయంలో బీజేపీ తీరుపై ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు.అదేవిధంగా కొండా సురేఖ-- కొండా మురళి దంపతుల వ్యవహారంపైనా పార్టీ అధిష్ఠానం దృష్టి సారించి క్రమశిక్షణ చర్యలు చేపట్టాలని రాందాస్ నాయక్ డిమాండ్ చేశారు.పార్టీలో ఎంతటి వారైనా క్రమశిక్షణకు కట్టుబడి ఉండాల్సిందేనని,పార్టీకి మరియు ప్రభుత్వానికి ఇబ్బందులు కలిగించే విధంగా వ్యవహరించడం సమంజసం కాదన్నారు.తెలంగాణ అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రయత్నాలకు అడ్డంకులు సృష్టించడం మానుకోవాలని సూచించారు.రాజకీయాల్లో ఆరోగ్యకరమైన విమర్శలు ఉండాలే తప్ప వ్యక్తిగత దూషణలు,అవమానకర వ్యాఖ్యలకు తావుండకూడదని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తోటకూరి రాంబాబు, సర్పంచుల సంఘం అధ్యక్షులు రంజిత్ కుమార్, సింగరేణి సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ), ఎస్, విష్ణువర్ధన్ రెడ్డి, అడ్డగోడ ఐలయ్య, పెద్ద బోయిన ఉమా శంకర్, బోళ్ళ రమేష్, భీముడు, హీరాలాల్, వినోద్ కుమార్, సురేందర్ మనియార్, షేక్ షఫీ, తదితరులు పాల్గొన్నారు

# దోమల బెడదతో భాగ్యనగర్ తండా ప్రజల అవస్థలు

**⏭| పట్టించుకోని పాలకవర్గం:హర్ష నాయక్**

**⏭|ఫాగింగ్ చేపట్టి దోమల నివారణకు**

**⏭|చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**టీ మీడియా,ఆగస్ట్22,సింగరేణి(కారేపల్లి):**
ఖమ్మం జిల్లా సింగరేణి మండలం భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీ పరిధిలో దోమల బెడద రోజురోజుకూ తీవ్రంగా మారుతున్నా గ్రామపంచాయతీ పాలకవర్గం పట్టించుకోవడం లేదని హర్ష నాయక్ ఆరోపించారు.దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని గ్రామపంచాయతీ కార్యదర్శి దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినప్పటికీ ఇప్పటివరకు పూర్తిస్థాయిలో పారిశుద్ధ్య చర్యలు చేపట్టలేదని ఆయన పేర్కొన్నారు.గ్రామంలోని పలు ప్రాంతాల్లో దోమల సమస్య అధికంగా ఉందని, దీంతో చిన్నపిల్లలు,వృద్ధులు,మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని హర్ష నాయక్ తెలిపారు.ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీలను శుభ్రం చేయడంతో పాటు పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించాలని కోరారు.దోమల నివారణకు



గ్రామవ్యాప్తంగా ఫాగింగ్ నిర్వహించడంతో పాటు అవసరమైన పారిశుద్ధ్య చర్యలు తక్షణమే చేపట్టాలని డిమాండ్ చేశారు.ప్రజలు సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నా స్పందన లేకపోవడం సరికాదన్నారు.ఇప్పటికైనా గ్రామపంచాయతీ పాలకవర్గం,సంబంధిత అధికారులు స్పందించి దోమల నివారణకు చర్యలు చేపట్టి,సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని హర్ష నాయక్ డిమాండ్ చేశారు.

# నూతన వధూవరులకు ఆశీర్వదించిన మాజీ మంత్రి



**టీ మీడియా,ఆగస్టు 22 పెబ్బేరు:**
వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలోని పెంచికలపాడు పాతపల్లి గ్రామాల్లో నూతన వధూవరులకు ఆశీర్వాదించిన పెబ్బేరు మండలంలోని పెంచికలపాడు లోని బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు నాగేంద్రం కూతురు పాతపల్లి గ్రామాల్లో జరిగిన వివాహ కార్యక్రమాలకు మాజీ మంత్రి వనపర్తి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆత్మీయంగా ఆశీర్వదించి వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సిరిసంపదలతో నిండాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు గ్రామస్తులు కుటుంబ సభ్యులు మాజీ మంత్రిని ఆత్మీయంగ పలకరించారు ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు సత్యా రెడ్డి వడ్డె ఈశ్వర్ సాయినాధ్ గుడిసె వేణు వడ్డె రమేష్ పెంచికలపాడు గోవిందు నాయుడు వేణు నర్సింహా రాములు నర్సింహ పాతపల్లి గోవిందు నాయుడు సర్పంచ్ చైతన్య భారతి సర్పంచ్ యాదమ్మ పర్శరాములు రామాంజి యూసనయ్య గోవర్ధన్ కరుణాకర్ పాల్గొన్నారు

# ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నియామకం

**టీ మీడియా, ఆగస్టు 22, పెబ్బేరు:**
పెబ్బేరుపట్టణంలో భారతీయ జనతా పార్టీ వనపర్తి జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా అర్ నరసింహనాయుడు ను ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై ఉంచిన బాధ్యత ను శిరసావహిస్తానని పార్టీ కోసం అహర్నిశలు పనిచేస్తూ నా వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు ఈ సందర్భంగా వనపర్తి జిల్లా అధ్యక్షులు డి నారాయణ కు రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గౌనీ వేమారెడ్డి కి ఓబీసీమోర్చ జిల్లా అధ్యక్షులు కుమ్మ శ్రీనివాస్ కు



జిల్లా ఉపాధ్యక్షులు రాఘవేందర్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ కు పెబ్బేరు పట్టణ అధ్యక్షుడు కావలి క్రాంతికుమార్ నాయుడు కు జిల్లా కౌన్సిల్ మెంబర్ సురగౌని రంగస్వామి గౌడ్ కు జిల్లా అధికార ప్రతినిధి కంచ ఆంజనేయులు కి జిల్లా సీనియర్ నాయకులు చింతల రామకృష్ణ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# రికార్డుల మాయం... మౌనం వెనుక మర్మమేంటి ..?

● వార్డు సభ్యులు ఎందుకు మౌనం?

● నిజం చెప్పాల్సిందేనంటున్న గ్రామస్థులు

**టీ మీడియా, ఆగస్టు 22:దమ్మపేట**

గ్రామపంచాయతీ కార్యాలయంలో కీలకమైన రికార్డులు మాయమైనట్లు వెలుగులోకి వచ్చిన ఘటన గ్రామంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పంచాయతీ పరిపాలనకు సంబంధించిన ముఖ్యమైన రికార్డులు కనిపించకుండా పోవడం సాధారణ విషయం కాదని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ రికార్డులు కేవలం కాగితాలు కాదని, గ్రామ పరిపాలన, ప్రజల హక్కులు, అభివృద్ధి పనులు, ప్రభుత్వ నిధులు, ఆస్తులకు సంబంధించిన కీలక ఆధారాలని వారు పేర్కొంటున్నారు.ఈ ఘటన వెలుగులోకి వచ్చిన సమయంలో కొందరు వార్డు సభ్యులు తీవ్రంగా స్పందించినట్లు, ఉన్నతాధికారుల దృష్టికి విషయాన్ని తీసుకెళ్లినట్లు, కలెక్టరేట్ వరకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. కానీ ఇప్పుడు అదే అంశంపై మొదట గళమెత్తిన వారు ఎందుకు మౌనం పాటిస్తున్నారన్న ప్రశ్న గ్రామ ప్రజలను కలవరపెడుతోంది. మాయమయ్యాయా? దొంగతనం జరిగిందా? మరేదైనా జరిగిందా? ఫిర్యాదు చేసి ఉంటే ఆ ఫిర్యాదు ఏమైంది? పోలీసులకు సమాచారం ఇచ్చారా? కేసు నమోదైందా? దర్యాప్తు జరిగితే ప్రస్తుతం ఏ దశలో ఉంది? ఈ ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు లేకపోవడమే అనుమానాలకు కారణమవుతోందని గ్రామస్థులు అంటున్నారు.వాట్సాప్ గ్రూపుల్లో చిన్నచిన్న విషయాలపై సైతం పెద్దఎత్తున చర్చలు జరిగే సమయంలో, గ్రామానికి అత్యంత కీలకమైన పంచాయతీ రికార్డుల మాయం అంశంపై మాత్రం నిశ్శబ్దం ఎందుకు నెలకొందని ప్రజలు




ప్రశ్నిస్తున్నారు. గతంలో స్పందించిన ప్రజాప్రతినిధులు ఇప్పుడు ఈ విషయంపై ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత లేదా అని నిలదీస్తున్నారు.మాయమైన రికార్డులు ఏమిటి? వాటి పూర్తి జాబితా తయారు చేశారా? అవి ఎప్పుడు, ఎలా మాయమయ్యాయి? కార్యాలయంలోకి ఎవరు ప్రవేశించారు? సీసీ కెమెరాలు పనిచేశాయా? రికార్డులకు బాధ్యత వహించిన సిబ్బందిని విచారించారా? అనే ప్రశ్నలు ప్రజల నుంచి వస్తున్నాయి.

దొంగతనం జరిగి ఉంటే బాధ్యులను గుర్తించి చట్టం ముందు నిలబెట్టాలని, దొంగతనం జరగలేదని దర్యాప్తులో తేలితే ఆ విషయాన్ని కూడా ప్రజలకు అధికారికంగా వెల్లడించాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఆధారాలు లేకుండా ఎవరినీ దోషులుగా నిర్ధారించడం తమ ఉద్దేశం కాదని, కానీ ప్రజా రికార్డుల విషయంలో పారదర్శకత తప్పనిసరి అని వారు స్పష్టం చేస్తున్నారు.ప్రజాప్రతినిధులు ఘటనపై మొదట స్పందించిన వారు ఇప్పుడు ఎందుకు స్పందించడం లేదనే ప్రశ్నకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు.అధికారులు కూడా ప్రజలకు పూర్తి వివరాలు వెల్లడించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. కలెక్టరేట్‌కు ఇచ్చినట్లు చెబుతున్న ఫిర్యాదుపై ఏం చర్యలు తీసుకున్నారు పోలీసు దర్యాప్తు జరిగితే అది ఎక్కడికి చేరింది? మాయమైన రికార్డులను తిరిగి పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టారా? అనే అంశాలపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.


**బహిరంగ ప్రకటన**

-----------

ఖమ్మం నగరం, తెలంగాణ రాష్ట్రం, ఇంటి నంబర్ 5-6-170/11/3, పార్సీబందం, పిన్ కోడ్: 507001కు చెందిన నా పూర్వ పేరు షేక్ నజీన్ సుల్తానా, భర్త షేక్ ఆసిఫ్ ఉండేది.

ప్రస్తుతం నా పేరును షేక్ నజీనీన్ సుల్తానాగా మార్చుకున్నాను.ఈ విషయాన్ని బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

ఇట్లు

షేక్ నజీనీన్ సుల్తానా

భర్త: షేక్ ఆసిఫ్

ఖమ్మం నగరం, తెలంగాణ రాష్ట్రం,ఇంటి నంబర్: 5-6-170/11/3, పార్సీబందం,పిన్ కోడ్: 507001.


# నీటి కుంటల తో భూగర్భ జలాల అభివృద్ధి



● కలెక్టర్ దివాకర టి.ఎస్.

**టీ మీడియా ,ఆగస్టు 22 ,కూసుమంచి:**

రైతుల పొలాల్లో నిర్మిస్తున్న నీటి కుంటలు (ఫారం పాండ్లు) భూగర్భ జలాల అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.మండల కేంద్రం కూసుమంచి లో రైతు అర్వపల్లి వెంకటేశ్వర్లు పొలంలో నిర్మిస్తున్న నీటి కుంటను కలెక్టర్ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రధాన రహదారి నుంచి సుమారు 600 మీటర్ల దూరం డొంక దారిలో కలెక్టర్ నడుచుకుంటూ వెళ్లి నీటి కుంట నిర్మాణ పనులను పరిశీలించడం విశేషం. నీటి కుంటల నిర్మాణం వల్ల వర్షపు నీటిని నిల్వ చేసుకోవడంతో పాటు, ఆ నీరు భూమిలోకి ఇంకి సమీపంలోని బోర్లు, బావుల్లో భూగర్భ జలమట్టం పెరగడానికి అధిక అవకాశం ఉంటుందని అధికారులు కలెక్టర్‌కు వివరించారు.నీటి నిల్వలు పెరగడం వల్ల భవిష్యత్తులో మత్స్య సంపద అభివృద్ధికి దోహదపడుతుందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్నీటి కుంట నిర్మాణం, పనుల పురోగతి, రైతులకు కలిగే ప్రయోజనాల గురించి సంబంధిత వివరాలను కలెక్టర్,అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించి, రైతులకు ఉపయోగపడే విధంగా పనులు నాణ్యతతో చేపట్టాలని ఆయన సూచించారు. పంట పొలాల్లో నీటి సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, ప్రభుత్వం అందిస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. నీటి కుంటల నిర్మాణం, ప్రయోజనాల పట్ల అవగాహన పెంపొందించుకొని, ప్రతి ఒక్కరూ భూగర్భ జలాల అభివృద్ధికి కృషి చేయాలని కలెక్టర్ దివాకర టిఎస్ కోరారు.

ఈ కార్యక్రమములో కూసుమంచి మండల పరిషత్ అభివృద్ధి అధికారి తాటిపాముల జశ్వంత్ కుమార్, తహసీల్దార్ సైదులు, కూసుమంచి గ్రామ సర్పంచ్ కొండ కృష్ణవేణి మహిపాల్, వ్యవసాయ అధికారి వాణి, ఏ పి ఓ, అప్పారావు, కూసుమంచి గ్రామపంచాయతీ కార్యదర్శి నీరజ, ఎ డి ఎ, ఇ సి, ఎ ఇ ఓ, టి ఎ లు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్యాలయాల చుట్టూ తిప్పించుకోవడం సరికాదు

● మంత్రి జూపల్లి కృష్ణారావు

**టీ మీడియా,ఆగస్ట్22,కొల్లాపూర్ :**

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మంత్రి జూపల్లి కృష్ణారావు కొల్లాపూర్ నియోజకవర్గంలో మూడో రోజు విస్తృతంగా పర్యటించారు. పెంట్లవెల్లిలో ప్రజలు, రైతుల నుంచి సమస్యలను తెలుసుకున్నారు. మ్యూటేషన్ల కోసం ఏళ్ల తరబడి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నామని రైతులు మంత్రికి ఫిర్యాదు చేయగా.. అధికారుల తీరుపై జూపల్లి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రజలను ఏళ్ల తరబడి తిప్పించుకోవడం సరికాదని, రెవెన్యూ సమస్యలను నిర్ణీత గడువులో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. నిర్లక్ష్యం, జాప్యాన్ని సహించేది లేదని స్పష్టం చేశారు. అనంతరం పెంట్లవెల్లిలో ప్రతిపాదిత స్టేడియం స్థలాన్ని పరిశీలించారు. కొల్లాపూర్, వీపనగండ్ల, కేతపల్లి, కోడేరు, పెద్దకొత్తపల్లిలో స్టేడియాల నిర్మాణానికి చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజల ఆశీర్వాదమే తనకు బలమని, ప్రజల నమ్మకాన్ని



నిలబెట్టుకునేలా పనిచేస్తానని మంత్రి జూపల్లి పేర్కొన్నారు.

# అప్పాయిగూడెంలో అభివృద్ధి పనులు ముమ్మరం



⏭|పారిశుధ్యం,డ్రైనేజీ, నూతన పైప్‌లైన్ పనులకు ప్రాధాన్యం

⏭| పజలకు మెరుగైన మౌలిక వసతులే లక్ష్యం

⏭|సర్పంచ్ దండు ప్రవీణ్

**టీ మీడియా,ఆగస్ట్22,సింగరేణి(కారేపల్లి):**

ఖమ్మం జిల్లా సింగరేణి మండలం అప్పాయిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు గ్రామాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు పలు అభివృద్ధి పనులు చేపట్టారు.సర్పంచ్ దండు ప్రవీణ్ ఆధ్వర్యంలో పారిశుధ్యం,డ్రైనేజీ నిర్మాణం,నూతన పైప్‌లైన్ ఏర్పాటు పనులు కొనసాగుతున్నాయి.పారిశుధ్య కార్యక్రమాల్లో భాగంగా రోడ్లకు ఇరువైపులా పేరుకుపోయిన చెత్తాచెదారం, వ్యర్థాలు,పిచ్చిమొక్కలను ట్రాక్టర్ సహాయంతో తొలగించారు. దోమలు,ఈగలు,వ్యాధికారక క్రిముల నివారణకు అవసరమైన ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించారు.గ్రామంలోని పలు ప్రాంతాల్లో వర్షపు,మురుగు నీరు రోడ్లపై నిల్వ ఉండకుండా సైడ్ డ్రైనేజీ పనులు చేపట్టారు. జేసీబీ సహాయంతో డ్రైనేజీ కోసం తవ్వకాలు నిర్వహించడంతో పాటు అవసరమైన ప్రాంతాల్లో నూతన పైప్‌లైన్ ఏర్పాటు పనులు చేపడుతున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ దండు ప్రవీణ్ మాట్లాడుతూ గ్రామంలో పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.వర్షాకాలంలో నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తున్నామని చెప్పారు.ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపడతామని పేర్కొన్నారు.గ్రామ ప్రజలు కూడా రోడ్లపై చెత్త వేయకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ పంచాయతీకి సహకరించాలని కోరారు.కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి,వార్డు సభ్యులు,పంచాయతీ సిబ్బంది,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక శిశు మందిరాలు

● డిసిసి మాజీ అధ్యక్షురాలు సురేఖ

**టీ మీడియా,ఆగస్ట్22, మంచిర్యాల :**

సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక శిశు మందిరాలు అని మాజీ డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ అన్నారు. శనివారం మంచిర్యాల సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో విభాగ స్థాయిలో నిర్వహించిన గణిత విజ్ఞానమేలకు ముఖ్య అతిథిగా హాజరై మంచిర్యాల మున్సిపల్ మేయర్ ధరణి మధుకర్ తో కలిసి మాట్లాడారు. గణితం కేవలం పాఠ్యాంశం మాత్రమే కాకుండా, నిత్యజీవితంలో ప్రతి ఒక్కరికీ ఉపయోగపడే ముఖ్యమైన శాస్త్రమని తెలిపారు.విద్యార్థులు గణితంపై భయాన్ని వీడి, ఆసక్తితో సాధన చేయడం ద్వారా ఉన్నత ఫలితాలను సాధించవచ్చన్నారు. శ్రీ సరస్వతీ విద్యాపీఠం తెలంగాణ విభాగ్ స్థాయి గణిత విజ్ఞాన సంస్కృతి మహోత్సవం కార్యక్రమంలో విభాగ స్థాయిలో 9 పాఠశాలలకు చెందిన సరస్వతి శిశు మందిరాల నుంచి 2008 మంది విద్యార్థులు, ప్రబంధ కారిణిలు పాల్గొని తమ గణిత విజ్ఞాన ప్రదర్శనను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో డీఈఓ



సత్తయ్య, జిల్లా సైన్స్ అధికారి రాజగోపాల్ రావు, ఎంఈఓ మాళవిక దేవి, కార్పొరేటర్లు షేర్ లక్ష్మీ పవన్, చిలువేరు జ్యోతి, సుధమల్ల హరికృష్ణ, విభాగ్ అధ్యక్షులు డాక్టర్ విష్ణువర్ధన్ రావు, కార్యదర్శి దహగాం గోవిందరావు, ఉపాధ్యక్షులు సదాశివ్, సహకార్యదర్శి గుండం అశోక్, కార్యక్రమ నిర్వాహకులు పాఠశాల అధ్యక్షులు చందూరి మహేందర్, కార్యదర్శి గుండా సుధాకర్, కోశాధికారి కొమ్మెర విశ్వేశ్వర శర్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రజిని తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తిలో కార్డెన్ సెర్చ్

● సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు

**టీ మీడియా,ఆగస్ట్22, తుంగతుర్తి:**

పోలీస్ కమ్యూనిటీ లో భాగంగా తుంగతుర్తి మండల కేంద్రంలోని తూర్పు బజార్, బీసీ కాలనీ ఎస్సీ కాలనీలో కార్డెన్ సెర్చ్ చేసి 74 టు వీలర్లు, 2 ఆటోలు సీజ్ చేసినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఆయన మాట్లాడుతూ ప్రతి వాహన దారుడు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, ఫిట్నెస్ ,హెల్మెట్లు తప్పనిసరిగా కలిగి ఉండాలని కోరారు.సమాజంలో యువత డ్రగ్స్, గంజాయి వైపు మొగ్గుచూపుతున్నారని, వీరి పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని, వీటి నిర్మూలన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని అన్నారు. ప్రజలు



ఎల్లవేళలా పోలీసులతో మమేకమై మీ సహకారం అందించాలని కోరారు. వాహనదారులు మీ యొక్క ఒరిజినల్ పత్రాలను చూపెట్టి, పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చిన వాహనాలను, తిరిగి తీసుకు వెళ్ళవచ్చు అని తెలిపారు. సరైన పత్రాలు లేని వాహనాలపై కేసులు నమోదు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు క్రాంతి కుమార్, 40 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.